ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ఐ.ఏ.ఎస్ – శ్రీ వివేక్ యాదవ్, ఐ.ఏ.ఎస్ (2008) - 2018-19 కాలపరిమితి కి గాను సెలవు ప్రయాణ రాయితీ పై కేరళ రాష్ట్రములోని మున్నార్ (భారతదేశంలో ఎచ్చటికైన) వెళ్లి వచ్చుటకు సంబంధించిన సమాచారం నమోదు - ఆర్జిత సెలవు మంజూరు మరియు ఆర్జిత సెలవును నగదుగా మార్చుకొనుటకు ఉత్తర్వులు – జారీ.

సాదారణ పరిపాలన (అతి గోపనియం.ఏ) శాఖ

జీ.ఓ.ఆర్.టి సంఖ్య:2695 తేది:26-12-2018

క్రింది వానిని పరిశీలించండి:

శ్రీ వివేక్ యాదవ్, ఐ.ఏ.ఎస్ (2008), సభ్య కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ బోర్డు వారి లేఖ తేది:18.12.2018.

***

ఉత్తర్వులు:

శ్రీ వివేక్ యాదవ్, ఐ.ఏ.ఎస్ (2008), సభ్య కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ బోర్డు వారికి 2018-2019 కాలపరిమితికి గాను సెలవు ప్రయాణ రాయితీ (భారతదేశంలో ఎచ్చటికైన) పై తేది 29.12.2018 నుండి తేది 03.01.2019 మధ్య కాలములో వారి కుటుంబ సభ్యులైన భార్య శ్రీమతి రోల్లీ యాదవ్, (వయసు 33 సంవత్సరములు), కుమార్తె అనన్య (వయసు 6 సంవత్సరములు) మరియొక కుమార్తె వరేణ్య (వయసు 3 సంవత్సరములు) తో కలిసి విజయవాడ నుండి కేరళ రాష్ట్రములోని మున్నార్ వెళ్లి వచ్చుటకు సంబందించిన విషయమును నమోదు చేయడమైనది మరియు అట్టి సెలవు ప్రయాణ రాయితీ నకు అనుమతి ఇవ్వడమైనది.

2. అఖిల భారత సర్వీసులు (సెలవు) నియమాలు, 1955, ప్రకారము పై సెలవు ప్రయాణ రాయతీ కాలమునకు సదరు అధికారికి కేరళ రాష్ట్రములోని మున్నార్ వెళ్లి వచ్చుటకు గాను, నాలుగు రోజుల ఆర్జిత సెలవులను తేది 31.12.2018 మరియు 03.01.2019 నాటి కాలమునకు గాను మంజూరు చేయడమైనది. మరియు తేది 29.12.2018 మరియు 30.12.2018 నాటి సాధరణ సెలవులను ఉపయోగించుకొనుటకు అనుమతి మంజూరు చేయడమైనది .

3. F.R.26 (b) (II) ప్రకారం, శ్రీ వివేక్ యాదవ్, ఐ.ఏ.ఎస్ (2008), ను ప్రస్తుత పే నందు కొనసాగిస్తూ అతను సెలవులో వెళుతున్నాడని ధృవీకరించబడినది.

4. పై సెలవు కాలమునందు, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, పర్యావరణం, అడవులు, విజ్ఞాన మరియు సాంకేతిక శాఖ వారు, సభ్య కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ బోర్డు పదవికి గాను తగిన ఇంచార్జ్ ఏర్పాటులు చేయుదురు.

5. అఖిల భారత సర్వీసులు (సెలవు) నియమాలు, 1955, ప్రకారము సదరు అధికారికి 10 రోజుల ఆర్జిత సెలవును నగదుగా మార్చుకొనుటకు అనుమతించడమైనది . అట్టి నగదుగా మార్చుకోను ఆర్జిత సెలవు ,సదరు అధికారి యొక్క మొత్తం సర్వీసు కాలము నందు 60 రోజులకు మించరాదు.

6. సదరు అధికారికి తెలియచేయునది ఏమనగా, ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనలను అనుసరించి, శ్రీ వివేక్ యాదవ్, ఐ.ఏ.ఎస్ (2008), మరియు వారి కుటుంబ సభ్యులు విమాన ప్రయాణము (అతిచవకైన) లేక

(త్రిప్పి చూడుము)

రైలు మొదటి తరగతి (AC), లేక పర్యాటక శాఖ/ ప్రభుత్వరంగ సంస్థ /రాష్ట్ర రవాణా సంస్థలు, ఇతర ప్రభుత్వ, స్థానిక సంస్థలచే నడపబడుతున్నవాహనములు ఉపయోగించుకొనవచ్చును. భారత ప్రభుత్వము జారి చేసిన O.M.No.31011/34/86-Estt (A), dt.05.02.1987నందు ప్రైవేట్ బస్సులు, టాక్సీల నందు ప్రయాణించు సౌలభ్యమును ఉపసంహరించినందున సదరు అధికారి ప్రైవేట్ బస్సులు, టాక్సీల నందు ప్రయాణించినచో అట్టి బిల్లులు ప్రభుత్వముచే చెల్లించబడవు . భారత ప్రభుత్వము జారి చేసిన O.M.No.31011/3/2018-Estt (A), dt.20.09.2018 ప్రకారము సదరు అధికారి విమానములో పర్యటించడానికి ప్రతిపాదించినచో భారత ఎయిర్ ఇండియా లో కానీ లేదా ప్రైవేటు ఎయిర్ లైన్స్ నందు కానీ నందు ప్రయాణించవచ్చును. భారత ప్రభుత్వము జారి చేసిన O.M.No.31011/2/2006-Estt (A), dt.09.09.2009 ప్రకారం సెలవు ప్రయాణ రాయితీని ఉపయోగించుకొను సమయములో విమాన ప్రయాణాలపై అయ్యే ఖర్చులను తిరిగి చెల్లించడం విషయములో, సదరు అధికారి అర్హత తో సంబందము లేకుండా ఎకానమీ క్లాసు ప్రయాణమునకు అగు ఖర్చుకు పరిమితం చేయబడును.

7. సదరు అధికారి మరియు వారి కుటుంబ సభ్యులు విజయవాడ నుండి కేరళ రాష్ట్రములోని మున్నార్ కు మరియు తిరుగు ప్రయాణము నందు ఏ మార్గమున ప్రయాణించినను మరియు ఎచట బస చేసినను ప్రభుత్వముచారు యిచ్చు సహాయము సదరు ప్రాంతముల మధ్యనేరుగా దగ్గరి మార్గముద్వారా ప్రయాణించుటకు అగు మొత్తమునకు మాత్రమే పరిమితము చేయబడును.

8. సెలవు నుండి తిరిగి వచ్చిన తరువాత, శ్రీ వివేక్ యాదవ్, ఐ.ఏ.ఎస్ (2008), వారిని మరల సభ్య కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ బోర్డు గా నియమించడమైనది.

9. చెల్లింపులు మరియు లెక్కలు అధికారి (P.A.O), ఆంధ్ర ప్రదేశ్, విజయవాడ వారు అవసరమైన చర్య తీసుకోగలరు.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ వారి ఆదేశములమేరకు మరియు వారి పేరు మీదుగా జారిచేయడమైనది)

అనిల్ చంద్ర పునేఠ
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

ప్రతి:
శ్రీ వివేక్ యాదవ్, ఐ.ఏ.ఎస్ (2008), సభ్య కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ బోర్డు వారికి.
ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, పర్యావరణ అటవీ విజ్ఞాన మరియు సాంకేతిక శాఖ వారికి.
చెల్లింపులు మరియు లెక్కలు అధికారి (P.A.O), ఆంధ్ర ప్రదేశ్, విజయవాడ.
<u>నకలు ప్రతి</u>
ప్రధాన గణకుడు (A & E), ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి/ కార్యదర్శి (రాజకీయ) వారి వ్యక్తిగత కార్యదర్శులకు
విడి ప్రతిఫైల్ స్టాక్/

// ఉత్తర్వులమేరకు జారి చేయడమైనది //

విభాగాధికారి (అతి గోపనీయ)